
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 8 | శనివారం 3 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-




## ఆంజన్న అందరి

# దేవుడు

## సమష్టిగా కొండగట్టును అభివృద్ధి చేద్దాం

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- తెలంగాణలో ఉన్న ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన టీటీడీకి ధన్యవాదాలు తెలిపిన పవన్



**(అంకుశం, హైదరాబాద్, జనవరి 3):**

కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం తెలంగాణలో ఉన్నా లేదా ఏపీలో ఉన్నా.. లేకపోతే దేశంలో ఎక్కడున్నా అందరి దేవుడు, విశ్వాంతర్యామి. ఆయన ఓ ప్రాంతానికి మాత్రమే దేవుడు కాదు. అందుకే ప్రాంతాలకు అతీతంగా ఆలయాన్ని అభివృద్ధి చేద్దామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.35.19 కోట్లతో వసతి సముదాయం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపనలు చేశారు. తర్వాత ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2024 ఎన్నికల ముందు వారాహి యాత్ర ప్రారంభ సమయంలో కొండగట్టు ఆంజనేయస్వామి వారి దర్శనానికి వచ్చినపుడు ఆలయంలో వసతి సముదాయం, దీక్షా మండపం అవసరాన్ని ఆలయ అధికారులు, పండితులు తన దృష్టికి తీసుకొచ్చారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులు, ఆంజనేయస్వామి మాల ధరించి వస్తున్న స్వాములు పడుతున్న ఇబ్బందులను చెప్పారు. దీనిని దష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చొరవ చూపి - మిగతా2లో











## 'భోగాపురం'కు

# తొలి విమానం!



- చివరి ట్రైల్ రన్
- మే నెల నుంచి నిరంతరంగా విమానాలు రాకపోకలు
- ట్రయల్ రన్ ప్రారంభించనున్న మంత్రి రామ్మోహన్ నాయుడు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయనగరం**

విజయనగరం జిల్లాలోని భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఆదివారం తొలి విమానం ఎగరనుంది. ట్రైల్ రన్‌గా వాణిజ్య విమానం దిగనుంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈఎయిర్ ఇండియా విమానం ఉదయం 11 గంటలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర విమానయాన శాఖ అధికారులతో రానుంది. ఈ చివరి ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈ మే నెల నుండే ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్న ఇతర విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనుంది. ఉత్తరాంధ్ర వాసుల కలల ప్రాజెక్టుగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకుంటోంది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారుతుంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ తిరగబోతోంది. ముఖ గుర్తింపు ద్వారా పేపర్ లెస్ ఎంట్రీ. 10 కంటే ఎక్కువ ఆధునిక ఏరోబ్రిడ్జిల ద్వారా నేరుగా విమాన ప్రవేశం. గంటకు 2,500 మంది ప్రయాణికులను - మిగతా3లో

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి..

# ఏపీ క్యాపిటల్‌గా ఉండేది

- ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారు
- ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిది



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి శ్రీకాకుళం**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని ఆరోపణలు చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. శనివారం శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. - మిగతా3లో

## అసెంబ్లీలో రండి..

# తేల్చుకుందాం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**



బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లా డటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరా రు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు - మిగతా3లో

## తప్పుడు చరిత్ర రాసే

## ప్రయత్నంలో కేంద్రం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

కేంద్ర ప్రభుత్వం తప్పుడు చరిత్రను రాసే ప్రయత్నం చేస్తోందన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఉపాధి హామీ చట్టంలో మార్పులు తేవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం హేయమైన చర్య అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'మహాత్మాగాంధీ మన దేశంలోనే కాదు.. - మిగతా3లో

# రాయలసీమ జిల్లాలకు మహర్దశ

**తిరుపతి :** దేశంలో రెండు కీలక జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలో నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం, ఒడిశాలో ఔఊ-326 విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ కారిడార్లు ఏపీతో అనుసంధానం కానున్నాయి. ఈ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్ర నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు.. దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో ఒకటి మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం. మరొకటి ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ. ఈ మెగా ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుందిఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది. ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లాల ప్రజలు సోలాపూర్ వెళ్లాలంటే, హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది.




దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటివని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం ఒకటి కాగా.. ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ మెగా ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను.. సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రాలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది. ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా.. పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లా ప్రజలు.. సోలాపూర్ వెళ్లాలంటే.. హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటిదని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# కాపు నేతలకు గాలం

**కాకినాడ :** ఏపీలో రాజకియాలు విచిత్రంగా మారుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటినుంచి పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా గెలవాలని భావిస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచి క్యాష్ చేసుకోవాలని చూస్తోంది. సామాజిక వర్గాలను తెరపైకి తెచ్చి మరోసారి విజయం అందుకోవాలని భావిస్తోంది. కానీ అది అంత సులువుగా దక్కేలా లేదు. ఎందుకంటే 2014 నుంచి 2024 వరకు వైసిపి చేపట్టిన ఈ ఫార్ములా ఆ పార్టీకి వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు ఎంత మాత్రం అది సాధ్యమయ్యే అవకాశం లేదు. కుల సమీకరణల ద్వారా రాజకీయం చేస్తామంటే కుదిరే పని కూడా కాదు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ను దృష్టిలో పెట్టుకొని కాపు సామాజిక వర్గంపై జగన్మోహన్ రెడ్డి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గతం మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అనే నినాదం పక్కకు వెళ్లిపోయినట్లు సమాచారం. వాస్తవానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంక్ అనేది రెడ్డి సామాజిక వర్గంతో పాటు ఎస్సీ సామాజిక వర్గాలే ఉండేవి. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడడానికి కారణం ఆ రెండు సామాజిక వర్గాలు మాత్రమే. రాయలసీమలో రెడ్డి సామాజిక వర్గ ప్రాబల్యం ఉన్న ప్రాంతం కావడంతో అక్కడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడగలిగింది. ఎస్సీలతో పాటు ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో గెలవగలిగింది వైయస్సార్ కాంగ్రెస్. అయితే 2019 ఎన్నికల్లో ఆ రెండు సామాజిక వర్గాలు స్టాండ్ అయ్యాయి. ఆపై మిగతా సామాజిక వర్గాలు సహకరించాయి. దీంతో అంతులేని, అద్భుత విజయం సొంతం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలు వచ్చేసరికి బీసీ నామస్మరణ చేశారు జగన్మోహన్ రెడ్డి. ఎలాగూ సంప్రదాయ ఓటు బ్యాంకు ఉంటుందని భావించి అలా చేశారు. కానీ రాజకీయంతో పాటు ఆర్థికంగా ఏమాత్రం సహకారం అందకపోవడంతో రెడ్డి సామాజిక వర్గం మౌనం



దాల్చింది. ఎస్సీ సామాజిక వర్గ ఓట్లు చీలిపోయి దారుణ పరాజయం ఎదురైంది. ఇప్పుడు కూడా కుల సమీకరణల ద్వారా రాజకీయాలు చేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. పవన్ కళ్యాణ్ వెంట కాపు సామాజిక వర్గం ఉందన్న ఆలోచనతో ముద్రగడ పద్మనాభం, చేగొండి హరి రామ జోగయ్య, వంగవీటి మోహన్ రంగా వంటి కుటుంబాలను ఆకర్షించాలని చూస్తున్నారు. ఇప్పటికే ముద్రగడ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. చేగొండి హరి రామ జోగయ్య వైసీపీకి అనుకూలంగా పావులు కదుపుతున్నారు. వంగవీటి మోహన్ రంగా కుమార్తె ఆశ కిరణ్ ను వైసీపీలోకి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పేరు మోసిన కుటుంబాలు వైసీపీలోకి వస్తే చాలదు. క్షేత్రస్థాయిలో కాపు సామాజిక వర్గంలో ఆశలు చిగురించే ప్రయత్నాలు జరగాలి. వారి సమస్యల పట్ల జగన్మోహన్ రెడ్డి స్పందించాలి. అంతేతప్ప ప్రముఖుల కుటుంబాలను కాపుల్లో చేర్చితే ఎంత మాత్రం వర్కౌట్ కాదు. 2014లో టిడిపి గెలిచిన తర్వాత ముద్రగడ పద్మనాభం కాపు రిజర్వేషన్ ఉద్యమం లేవనెత్తారు. ఆ సమయంలో కాపులు టిడిపి పట్ల ఆగ్రహంతో ఉండేవారు. అలా వారు వైసిపి వైపు వెళ్లారు. కానీ ఆ పోరాటం చేసిన ముద్రగడ పద్మనాభం 2024 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. కానీ ఆ పార్టీని నమ్మలేదు కాపులు. ఇప్పుడు కూడా కాపు ప్రముఖులను నమ్ముకుంటే కంటే.. కాపుల కోసం చేసే ప్రయత్నాలతో పాటు ప్రకటనలు, పోరాటాల వారికి ఆకట్టుకునేలా చేస్తాయి. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్

## వల్లభనేని వంశీ మళ్లీ గాయబ్...

**విజయవాడ :** సామాన్యుడికి కేసులు, కోర్టులు అంటే భయం. ఎందుకంటే మంచి భవిష్యత్తు పోతుంది.. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి. కానీ రాజకీయ పార్టీల నేతలకు అలా కాదు. వారికి కేసులు అనేవి కామన్. జైలు జీవితం అనేది సర్వసాధారణం. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పరారీ అయినట్లు వార్తలు వస్తున్నాయి.. ఓ కేసు విషయంలో ఆయనకు అరెస్టు తప్పదని ప్రచారం నడుస్తోంది. తన కార్యాలయం వద్ద ఆందోళన చేసిన టిడిపి కార్యకర్త పై దాడి చేశారన్న ఫిర్యాదు పై ఆయనను అరెస్టు చేస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే ఇప్పుడు ఆయనతో పాటు అనుచరులు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే అందులో ఎంత నిజం ఉందో చూడాలి. 2019లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఫిరాయించారు వల్లభనేని వంశీ మోహన్. ఆ సమయంలో ఆయన కేవలం చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడడానికే అన్నట్టు ఉండేవారు. కేవలం దానికోసమే ఆయనను వైసీపీలోకి రప్పించినట్లు అప్పట్లో వ్యవహారం నడిచేది. నోటికి ఎంత వస్తే అంత మాట అనేవారు వల్లభనేని వంశీ మోహన్. ఒకానొక దశలో చంద్రబాబు సతీమణి కోసం కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు లోకేష్. రెడ్ బుక్ లో అందరి పేర్లు రాస్తున్నానని.. తప్పకుండా అందరిపై చర్యలు ఉంటాయని అప్పట్లో హెచ్చరించారు.

## ఆంజన్న అందరి దేవుడు..

-మొదటిపేజీ తరువాయి

టీటీడీ ధార్మిక మండపాల నిర్మాణాల నిమిత్తం వెచ్చిస్తున్న నిధుల నుంచి రూ.35.19 కోట్లను కొండగట్టు ఆలయంలో సత్రం, దీక్షల విరమణ మండపాలను నిర్మించేలా కేటాయించింది. ఈ నిధులతో మొత్తం 96 గదుల వసతి సముదాయం, 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా అతి పెద్ద మండపం అందుబాటులోకి రానున్నాయి. "కొండగట్టు స్థానం ఎంత శక్తిమంతమైందంటే తెలంగాణకు పూర్తిస్థాయి రక్షణ, బలంగా మారుతుంది. కొండగట్టు గిరి ప్రదక్షిణకు ప్రయత్నం మొదలుపెట్టండి. నేను స్వయంగా వచ్చి కరసేవ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొంటాను. అంతా సమష్టిగా స్వామి వారి ఆలయాన్ని అభివద్ధి దిశగా తీసుకెళ్లాలి. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ మార్గాన్ని కూడా సాకారం చేద్దాం. అందరూ పూనుకొని స్వామి వారి ఆలయాన్ని మరింత అభివద్ధి చేద్దాం. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు ఆనందసాయి, మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సి. ఛైర్మన్ శంకర్ గౌడ్, పోలీస్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్లూరి తదితరులు పాల్గొన్నారు.

## 'భోగాపురం'కు తొలి విమానం!

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించగల సామర్థ్యంతో సోలార్ పవర్ మరియు వర్షపు నీటి రీసైక్లింగ్ ద్వారాల లీడ్ గోల్డెన్ రేటింగ్ లక్ష్యంగా నిర్మాణం సాగుతోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా టెర్మినల్ నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో దీనిని 1.8 కోట్ల వరకు పెంచే అవకాశం ఉంది. డిసెంబర్ 2025 నాటికి 91.7% పైగా పనులు పూర్తయ్యాయి. జనవరి 4 న విమానాల ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2026 జూన్ లోనే మన్యం వీరుని పేరుతో గగన వీధిలో భోగాపురం గర్జించనుంది. ఈ విమానాశ్రయానికి ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల నుండి అద్భుతమైన రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు. విశాఖ నగరం నుండి ఎయిర్‌పోర్ట్ వరకు 76 కిలోమీటర్ల ప్రత్యేక కారిడార్.. ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ ద్వారా 4555 నిమిషాల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి16 నుండి ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా నేరుగా విమానాశ్రయంలోకి వెళ్లేలా ఫ్లైఓవర్ డిజైన్ చేయించారు. విశాఖ నుండి భీమిలి మీదుగా సముద్ర తీరం వెంబడి 6లేన్ల సుందరమైన రహదారి నిర్మిస్తున్నారు. సుమారు 48 కిలోమీటర్ల బీచ్ ప్రయాణం పర్యాటకులను కూడా ఆహ్లాదపరచనుంది. విజయనగరం నుంచి 25 కిలోమీటర్ల దూరం, 4లేన్ల విస్తరణ ద్వారా 30 నిమిషాల్లో చేరుకునేలా, అదేవిధంగా శ్రీకాకుళం మరియు పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతాల నుండి నేరుగా ఎన్‌హెచ్16 కనెక్టివిటీ ఉంది. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి బొబ్బిలి మీదుగా ఎన్‌హెచ్26 ద్వారా మన్యం ప్రాంతానికి లబ్ధి కలుగుతుంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రజలు గతంలో విమానం ఎక్కాలంటే 3 నుండి 4 గంటల ముందు బయలుదేరాల్సి వచ్చేది. భోగాపురం అందుబాటులోకి వస్తే ఆ సమయం సగానికి పైగా తగ్గుతుంది. ఈ విమానాశ్రయం వలన దుబాయ్ అబుదాబి వంటి గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున ఈ రూట్లకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. సింగపూర్ మలేషియా తదితర ఆగ్నేయాసియా దేశాలకు వ్యాపార, పర్యాటక సంబంధాలు మెరుగుపడతాయి. రన్‌వే పొడవు ఎక్కువగా ఉండటం వల్ల, భవిష్యత్తులో యూరోప్ మరియు అమెరికా దేశాలకు కూడా కనెక్టింగ్ విమానాలు లేదా నేరుగా విమానాలు నడిపేందుకు వీలవుతుంది. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై నగరాలకు విమానాల సంఖ్య మరియు ఫ్రీక్వెన్సీ పెరుగుతుంది. కొత్తగా అహ్మదాబాద్, పుణె, కోల్‌కతా వంటి నగరాలకు మరిన్ని డైరెక్ట్ ఫ్లైట్స్ అందుబాటులోకి వస్తాయి.

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి.. ఏపీ క్యాపిటల్‌గా ఉండేది..

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు. ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన్ స్టైల్ అని పేర్కొన్నారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది పిల్లల నినాదం కావాలని సూచించారు. శ్రీకాకుళం అంటే లేబర్ ప్రాంతం కాకూడదని తెలిపారు రామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం అభివృద్ధికి అడ్డా కావాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధికి సహాయం చేస్తోందని వెల్లడించారు. డ్రోన్స్ సాయంతో డ్రగ్స్ పంటలను గుర్తించామని తెలిపారు. డ్రగ్స్‌కి బదులు ఇప్పుడు మంచి పంటలు పండిస్తున్నామని వివరించారు. ఇచ్ఛాపురంలో చాలా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇప్పుడు అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు యాత్ర నిర్వహించామని.. ఈ ముగింపు యాత్రను పోలీసులు చాలా గొప్పగా ఏర్పాటు చేశారని రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు.

## ఏపీకి ఆర్థిక కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో ఆదాయ వనరులు బలపడకపోవడం రాష్ట్ర ఖజానాపై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చింది. విభజన సమయంలోనే ఏపీ భారీ రెవెన్యూ లోటుతో ప్రారంభమైంది. కాగ్ నివేదిక ప్రకారం 2014?15 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 24,194 కోట్ల రూపాయల లోటు నమోదైంది. ఆ తర్వాత ఆదాయాన్ని తెచ్చే హైదరాబాద్ వంటి మహానగరం లేకపోవడంతో లోటు క్రమంగా పెరుగుతూ వచ్చింది. సంవత్సరానికోసారి ఆదాయానికి, ఖర్చులకు మధ్య అంతరం పెరిగి చివరకు సాధారణ పరిపాలనా అవసరాలకే రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రెండో దశ జీఎస్టీ సంస్కరణల పేరుతో ఈ ఏడాది అక్టోబర్ నుంచి కొత్త స్లాబులు అమల్లోకి తీసుకొచ్చింది. మధ్యతరగతి, దిగువ తరగతికి ఊరట కలిగించాలన్న ఉద్దేశంతో అనేక వస్తువులను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. దీని వల్ల రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గిపోయింది. ఏపీకి సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లుతుందన్న అంచనాలు అప్పుడే వినిపించాయి. కానీ వాస్తవంగా చూస్తే ఈ ప్రభావం మరింత తీవ్రంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. గణాంకాలు పరిశీలిస్తే గత ఏడాది అక్టోబర్‌లో జీఎస్టీ ద్వారా రాష్ట్రానికి 2,777 కోట్ల రూపాయలు ఆదాయం రాగా, ఈ ఏడాది అదే నెలలో అది స్పష్టంగా తగ్గింది. అలాగే గత ఏడాది నవంబర్ లో 2,827 కోట్ల రూపాయలు వచ్చిన చోట ఈ ఏడాది నవంబర్‌లో కేవలం 2,697 కోట్ల రూపాయలకే పరిమితమైంది. అంటే సుమారు నాలుగు శాతం కంటే ఎక్కువగా ఆదాయం తగ్గినట్టు లెక్కలు చెబుతున్నాయి. జీఎస్టీ వల్ల రాష్ట్రాలకు వచ్చిన నష్టాన్ని కేంద్రం ఏదో రూపంలో భర్తీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీకి ఈ దెబ్బ ఎక్కువగా తగిలిందని విశ్లేషకులు అంటున్నారు. గత పదకొండేళ్లలో పరిశ్రమలు, సేవారంగం పెద్దగా ఆదాయాన్ని తీసుకురాలేకపోయాయి.

# కళాభిమానుల సమక్షంలో ఘనంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

## – ఆడిటర్ శ్రీ మారెళ్ళ గంగరాజు శర్మ సౌజన్యంతో మొదటి రోజు కార్యక్రమాలు ఆరంభం

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 03:** శ్రీ శారదా సంగీత కళా సమితి అనపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక టీటీడీ కల్యాణ మండపం ప్రాంగణంలో ఈ ఉత్సవాలు 8 రోజులపాటు జరుగుతాయి. శ ృంగేరీ శ్రీ శారదాపీఠాధీశ్వరులు అనంతశ్రీవిభూషితులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాసన్నిధానంవారి కరకమల సంజాతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖరభారతీ సన్నిధానంవారు పీఠంలో 27వవార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి ఆర్షవిద్యాతపస్వి, శంకరతత్వ అభియాన్, శ్రీ శృంగేరి శారదా పీఠ ఉభయ తెలుగు రాష్ట్రాల రాజ్య సంచాలకులు బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మకి, శ్రీ శారద సంగీత కళా సమితి సభ్యులకు ఆశీర్వచన అనుగ్రహం కలుగచేశారు. రాజమండ్రి కి చెందిన గాన సరస్వతి విదుషి శ్రీమతి వి ఎల్ తులసీ విశ్వనాథ్ గాత్రకచేరితో మొదటి రోజు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కీర్తిశేషులు మారెళ్ళ పురుషోత్తమ శర్మ శ్రీమతి సీతామహాలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు ప్రముఖ ఆడిటర్ శ్రీ మారెళ్ళ గంగరాజు శర్మ సౌజన్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమాల ప్రారంభానికి ముందు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించారు ఈ కార్యక్రమానికి శ్రీమతి మల్లిడి మాలతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కుమారి వి నీరజ సహకార గానంతో విద్వాన్ పి నందకుమార్ గారు వయోలిన్, విద్వాన్ బి సురేష్ బాబు మృదంగం ,సహకారంతో తులసీ విశ్వనాథ్ గాత్రకచేరి ఆహుతలను అలరించింది. కళాసమితి అధ్యక్షులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణరెడ్డి ,మారెళ్ళ శ్రీకృష్ణ ఫణీంద్ర, సభ్యులు నల్లమిల్లి వెంకట మునీశ్వర్ రెడ్డి ,పాలి ఆంజనేయులు ,సత్తి రామారెడ్డి,కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# జగన్ వచ్చి ఉంటే.. మీ భూములు ఉండేవి కాదు

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు
- ముత్తవకుంట్లలో ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ
- జాయింట్ ఎల్.పి.ఎం భూముల విషయంలో పంతానికి పోవద్దన్న ఎమ్మెల్యే
- స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అందరికీ పాసుపుస్తకాలు ఇస్తామన్న ఆర్డీఓ మహేష్





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 3:** ఒక్కసారి అధికారం ఇచ్చినందుకే రైతుల పాసుపుస్తకాలపై తన బొమ్మ వేసుకున్నారని.. ఇంకోసారి అధికారం ఇచ్చి ఉంటే మీ భూములపై రుణాలు కూడా తీసుకునే వారని వైసీపీ అధినేత జగన్ రెడ్డిపై ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. మీ భూమి- మీహక్కు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె నియోజకవర్గంలో ప్రారంభించారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్లలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం ఆర్డీఓ మహేష్, రెవెన్యూ అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఆర్డీఓ మహేష్ మాట్లాడుతూ పాసు పుస్తకాలు కొందరికే ఇస్తున్నారన్న అపోహలు వద్దన్నారు. ఇప్పటికే సింగల్ ఎల్.పి.ఎం గా ఉన్న వాటిపై సర్వే చేయించి పాస్ బుక్కులు ఇస్తున్నామన్నారు. ఇంటి వద్దకే వచ్చి.. మీకు వీటిని అందిస్తారన్నారు. అయితే జాయింట్ ఎల్.పి.ఎం. లో ఉన్న వాటి విషయంలో రైతులు పరస్పర అంగీకారానికి రావాలని సూచించారు. కుటుంబంలో వాటికి భాగ పరిష్కారాలు చేసుకుంటే.. వారి పేర్ల మీద పాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. 10లక్షల లోపు విలువ ఉన్న వాటికి 100రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. 10లక్షల రూపాయలకు పైగా ఉన్న భూములకు వెయ్యి రూపాయలు కడితే చాలన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించి.. పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో ఎంతో మంది రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. దీని వలన లేని భూ సమస్యల్ని సృష్టించారన్నారు. పైగా మీ భూములకు సంబంధించిన పాసుపుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటో వేయించుకున్నారన్నారు. అసలు ఆయనకు ఆ హక్కు ఎవరిచ్చారన్నారు. మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే మీ భూములు కూడా ఉండేవి కావన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ కొత్తగా రాజముద్రతో పాసుపుస్తకాలు అందిస్తున్నట్టు చెప్పారు. ఇందులో డిజిటల్ వెరిఫికేషన్ కోసం QR కోడ్‌లు ఇంటాయన్నారు. ఆధార్‌ను ఉపయోగించి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో భూమి వివరాలను తెలుసుకోవచ్చన్నారు. అయితే ఇంకా చాలా చోట్ల జాయింట్ ఎల్.పి.ఎం. లు ఉండటం వలన పాసుపుస్తకాలు రాలేదన్నారు. ఇలాంటి భూముల విషయంలో పంతానికి పోవద్దన్నారు. కేవలం నాలుగైదు సెంట్లు మాత్రమే తేడా ఉంటుందని.. దాని కోసం కోర్టులకు వెళ్లి ఏళ్ల తరబడి సమస్యలు పెంచుకోవద్దన్నారు. అలాంటి వారికి పింఛన్, అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు కూడా అందడం లేదన్నారు. పంచాయతీలో 917వరకు ఇలాంటివి ఉన్నాయని.. రైతులు పరస్పర అంగీకారంతో అధికారుల వద్దకు వస్తే పాసుపుస్తకాలు మంజూరు చేస్తారన్నారు. ఇలాంటి వివాదాలపై గ్రామ పెద్దలు, మండల నాయకులు చొరవ తీసుకోవాలని సూచించారు. రైతులు అనవసరంగా పంతానికి పోయి నష్టపోవద్దని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## అది మినహాయింపు మాత్రమే

నేరాల దర్యాప్తును పూర్తి చేయడానికి న్యాయస్థానాలు కాల పరిమితులను విధించడం అనేది అన్ని సందర్భాల్లో జరగదని, అది అసాధారణ పరిస్థితుల్లో ఇచ్చే మినహాయింపు మాత్రమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే గడువు అనేది ప్రతి కేసులో అనుసరించాల్సిన నియమం కాదని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వుపై విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. నకిలీ పత్రాలతో ఆయుధ లైసెన్సు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక కేసులో యూపీ పోలీసులు 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, అంతవరకు నిందితులపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దర్యాప్తు సంస్థలకు గడువు విధించడం అనేది కోర్టులు విచారణ ముందుగానే చేసే పని కాదని, దర్యాప్తులో విపరీతమైన ఆలస్యం జరిగి బాధితులకు లేదా నిందితులకు అన్యాయం జరుగుతున్నప్పుడు మాత్రమే స్పందించి ఇలాంటి ఆదేశాలు ఇస్తాయని కోర్టు పేర్కొంది. కోర్టుల జోక్యంపై కూడా ధర్మాసనం స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. దర్యాప్తులో జరిగే ఆలస్యం వల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని భావించినప్పుడు మాత్రమే కోర్టులు జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పాత తీర్పులను ఉటంకిస్తూ, దర్యాప్తు గడువుపై ఆంక్షలు విధించడం ఎప్పుడూ అరుదుగానే ఉండాలని కోర్టు అభిప్రాయపడింది. అంతేకాకుండా, దర్యాప్తు ప్రారంభంలోనే కాలపరిమితులు విధించడం కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాల్లో జోక్యం చేసుకోవడమే అవుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, దర్యాప్తు సంస్థలకు విచారణ ప్రారంభంలోనే గడువు విధించడంపై సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. దర్యాప్తు అనేది సంక్లిష్టమైన ప్రక్రియ అని, దానికి ముందే గడువు విధించడం వల్ల విచారణ నిష్పక్షపాతంగా జరగకపోవచ్చని కూడా ధర్మానసం పేర్కొంది. దర్యాప్తులో అనవసర ఆలస్యం, నిలకడలేని పరిస్థితి, న్యాయానికి విఘాతం కలిగే పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రమే కోర్టుల జోక్యం సమంజసమని తెలిపింది. అందుకే కాలపరిమితులు విధించడం అనేది మినహాయింపు మాత్రమే తప్పితే అది నియమం కాదని వ్యాఖ్యానించింది. దర్యాప్తు ప్రారంభంలోనే కోర్టులు గడువు వల్ల వల్ల ఆయా సంస్థల సంస్థల స్వతంత్రత దెబ్బతింటుందని అభిప్రాయపడింది. దర్యాప్తును నిరంతరం కొనసాగించడానికి రాజ్యాంగం అనుమతించదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 21 ప్రకారం, వేగవంతమైన విచారణతో పాటు 'సకాలంలో దర్యాప్తు' కూడా ఒక ప్రాథమిక హక్కుగా పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదైనప్పటి నుంచి ఛార్జిషీట్ దాఖలు

# మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు

**విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,**

**విజయనగరం పట్టణం బాలాజీ జంక్షను నుండి మూడు లాంతర్ల వరకు నిర్వహించిన వాక్ థాన్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,**






**అంకుశం ప్రతినిధి విజయనగరం జనవరి 3:** మాదక ద్రవ్యాల వినియోగం వలన కగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించాలనే సంకల్పంతో విశాఖపట్నం రేంజ్ పరిధిలోని పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు సాగిన అభ్యదయ సైకిలు యాత్ర నేటితో ముగియనుండడంతో సంఘీభావంగా జిల్లాలో 3 కివమీవల 'వాక్ థాన్'ను నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జనవరి 3న తెలిపారు. విజయనగరం పట్టణం బాలాజీ జంక్షను నుండి మూడు లాంతర్లు వరకు నిర్వహించిన 'వాక్ థాన్' జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిధిగా హాజరై, వాక్ థాన్ ను ప్రారంభించి, వాక్ థాన్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, మాట్లాడుతూ – గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను ప్రజలకు వివరాంచాలనే సంకల్పంతో రేంజ్ ఐజిపి గోపీనాథ్ జట్టి రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాలను కవర్ చేస్తూ 'అభ్యుదయ సైకిలు యాత్ర'ను నిర్వహించారన్నారు. ఈ యాత్ర విజయనగరం జిల్లాలో దాదాపు అన్ని మండలాలను కవర్ చేస్తూ నిర్వహించి, ప్రజలు, యువతకు మాదక ద్రవ్యాల వలన కగే అనర్ధాల పట్ల చైతన్యపర్చామన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని ముగింపుకు చిహ్నంగా జిల్లాలో 'వాక్ థాన్' నిర్వహించామన్నారు. చాలామంది యువత తెలిసి తెలియని వయస్సులో కుతూహలంతోను, తోటి స్నేహితుల ఒత్తిడితోను డ్రగ్స్ వినియోగించి, వాటికి బానిసలుగా మారుతూ, చివరకు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ ప్రభావం వాటిని వినియోగించే వ్యక్తుల ఆరోగ్యంపైనే కాకుండా, వారి కుటుంబ బంధాలు, అనుబంధాలు పైనా ప్రభావం చూపుతుందన్నారు. అంతేకాకుండా, డ్రగ్స్ ప్రభావంతో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేరని, వృత్తి, చదువు, మానసిక స్థితిపైనా ప్రభావం చూపుతుందని, ఆర్థిక ఇబ్బందులకు గురికావడం, నేరస్థులుగా మారే పరిస్థితులను కల్పిస్తుందన్నారు. కావున, జీవితాలను అంధకారంలోకి నెట్టేసే ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని. డ్రగ్స్ జోకి పోవద్దని యువతకు జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. గంజాయి, మాదకద్రవ్యాలను (డ్రగ్స్) వినియోగించినా, విక్రయించి, రవాణకు పాల్పడినా చట్టాన్ని ఉల్లంఘించినట్లేనన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, కేసులు నమోదవ్వడంతో చిక్కులు తప్పవని, చివరకు శిక్షలకు గురైతే జీవితాలు నాశనం అవుతాయన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించి, వ్యవహరించాలన్నారు. గత కొన్ని మాసాలుగా జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలు ఫలితంగా గంజాయి తగ్గుముఖం పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, టి.శ్రీనివాసరావు, సిహెచ్.సూరి నాయుడు, బి.లక్ష్మణరావు, ఈ.నర్సింహమూర్తి, ఆరఐ ఎన్.గోపాల నాయుడు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ కు అండగా కదలాలి

- కులాలకు అతీతమైన నాయకుడు జగనన్న
- ప్రజల మేలు, రాష్ట్ర అభివృద్ధి కోసం జగనన్న నాయకత్వం అవసరం
- రెడ్డి కులస్తులందరూ ఐక్యంగా ఉండాలి
- కువైట్‌లో జరిగిన ప్రవాసాంధ్ర రెడ్డి సంఘ సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి&ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పిలుపు







**అంకుశం ప్రతినిధి అనంతపురం జనవరి 3:** ఆంధ్రప్రదేశ్లో మళ్లీ వైయస్ జగన్ ను ముఖ్యమంత్రి చేయడానికి ప్రవాస ఆంధ్రులందరూ ఐకమత్యంతో కదరాలని మన రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మన రాష్ట్రంలో కులాలకు మతాలకు అతీతంగా పరిపాలన కొనసాగాలంటే మళ్ళీ వైయస్ జగన్ అధికారంలోకి రావాలని అందుకోసం మీరందరూ సహకారం అందించాలని ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారుకులాలకే పరిమితమైన రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయని, అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే నాయకత్వమే నిజమైన ప్రజాస్వామ్యానికి పునాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు.కువైట్‌లో ప్రవాసాంధ్ర రెడ్డి సంఘం కువైట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. రెడ్డి కులస్తులందరూ ఐకమత్యంగా ఉండాలని అందరూ ఐకమత్యంగా ఉండడం ద్వారానే రెడ్డి కులం ముందుకు పోవడానికి అవకాశం ఉంటుందని అందరూ వైఎస్ జగన్కు అండగా ఉండాలని అన్నారురెడ్డి సమాజం చరిత్రపరంగా ఒక కులానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజానికి శానిర్దేశం చేసిన నాయకత్వాన్ని అంంచిందని ఆయన పేర్కొన్నారు. ఆలోచన, త్యాగం, సిద్ధాంతం, రాజ్యాంగ విలువలు, మానవత్వం వంటి విలువలను తరతరాలుగా దేశానికి అందించిన ఘనత రెడ్డి సమాజానిదని ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు .చరిత్రలో రెడ్డి నాయకత్వం సమాజానికి శానిర్దేశం చేసిన విలువలు, ఆలోచనాశక్తి, ప్రజల పట్ల బాధ్యతతో గుర్తింపు పొందని నాయకులు పేర్కొన్నారు. అదే సంప్రదాయం నేటి రోజుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం, సమానత్వం, రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ కొనసాగుతోందని అభిప్రాయం వ్యక్తమైంది.యోగి వేమన సమాజానికి సత్యం, సమానత్వం, ఆలోచనా స్వేచ్ఛను బోధించి ప్రజలను చైతన్యపరిచారని యోగి వేమనను సాంబశివారెడ్డి గుర్తు చేశారు. అదే తరహాలో నేటి రోజుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి నిజాన్ని నిర్భయంగా మాట్లాడే నాయకుడిగా నిలుస్తున్నారని అన్నారు. విలువలు, ధైర్యం, ప్రజల పట్ల నిబద్ధతే ఈ నాయకత్వానికి బలం అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య పోరాట కాలంలో బుడ్డా వెంగల రెడ్డి బ్రిటిష్ పాలనకు ఎదిరించి త్యాగస్ఫూర్తిని చాటారని తెలిపారు. అదే విధంగా నేటి రాజకీయ పోరాటాల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత ఇబ్బందులు, రాజకీయ సవాళ్లు ఎదురైనా ప్రజల విశ్వాసాన్ని వదలకుండా ధైర్యంగా నిలబడుతున్నారని పేర్కొన్నారు.రైతులు, కార్మికులు, పేదల హక్కుల కోసం తరిమెల నాగిరెడ్డి సిద్ధాంతపరంగా పోరాడారని ఆయన గుర్తు చేశారు. నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అదే సిద్ధాంతం ఆచరణలోకి వచ్చి, రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఆర్థిక భద్రత, పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయని తెలిపారు. ఇది సిద్ధాంతాన్ని పాలనగా మార్చిన స్పష్టమైన ఉదాహరణగా పేర్కొన్నారు.దేశానికి రాజ్యాంగ గౌరవాన్ని చాటిన నేతగా నీలం సంజీవరెడ్డి పాత్రను గుర్తు చేస్తూ ఆయన వ్యాఖ్యానించారు. అదే విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా వ్యవస్థల పట్ల గౌరవం, ప్రజాస్వామ్య విలువలు, పారదర్శక పాలనకు నిబద్ధుడిగా ఉన్నారని తెలిపారు.రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపే నాయకత్వం జగనన్నసంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయం చేసిన పాలన ద్వారా పేదల జీవితాల్లో భరోసా కల్పించడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి బలమైన పునాది వేయగల నాయకత్వం అవసరమని తెలిపారు. ఈ శగా ప్రజల విశ్వాసాన్ని సంపాంచుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం రాష్ట్రానికి మళ్లీ అవసరమని ఆలూరు సాంబశివారెడ్డి స్పష్టం చేశారు.విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ సామాజిక సేవ, సహాయ కార్యక్రమాలు, సంఘీభావంతో ముందుకు సాగుతున్న ప్రవాసాంధ్ర రెడ్డి సంఘం కువైట్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సేవాభావంతో పనిచేసే ఇలాంటి సంఘాలే సమాజానికి నిజమైన బలమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు.కువైట్‌లో ప్రవాసాంధ్ర రెడ్డీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అహ్మది ప్రాంతంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆడిటోరియంలో రెడ్డి గారి సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించామని అసోసియేషన్ అధ్యక్షుడు నాయని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ అంబాసిడర్ పరిమిత త్రిపాఠి, వైఎస్సార్‌సీపీ ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, అతిథులుగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్., కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, దుబాయ్ రెడ్డి సంఘం అధ్యక్షుడు గాడి రెడ్డయ్య రెడ్డి, దుబాయ్ ప్రముఖ వ్యాపారవేత్త సుధాకర్ రెడ్డి హాజరయ్యారు.

## 'మరి మహాయుతి కూటమిలో ఎందుకు?' అజిత్‌పవార్‌కు సంజయ్ రౌత్ ప్రశ్న



పుణె, పింప్రి చించ్వాడ్ లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్రలో పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు మొదలయ్యాయి. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న అజిత్‌పవార్.. పింప్రి చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందని శుక్రవారం ఆరోపించారు. అయితే ఆ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ పాలకవర్గమే ఉంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిలో అజిత్ పవార్ పార్టీ కూడా భాగస్వామిగా ఉంది. ఈ నేపథ్యంలో దీనిపై ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన పార్టీ నాయకుడు సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ అవినీతి చేసిందని ఆరోపిస్తూ.. ఆ పార్టీతో కలిసి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటం ఎందుకని రౌత్ ప్రశ్నించారు. అజిత్ పవార్ వర్గం ఎన్సీపీని శరద్‌పవార్ వర్గం ఎన్సీపీలో విలీనం చేయాలని అన్నారు. రెండు వర్గాలు కలిసిపోయి పుణె, పింప్రిచించ్వాడ్ లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. కాగా అజిత్ పవార్ 2023లో తన చిన్నాన్న నేతృత్వంలోని ఎన్సీపీని చీల్చారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో పార్టీని చీల్చి బీజేపీ నేతృత్వంలోని అధికార కూటమిలో కలిశారు. ఈ క్రమంలో అజిత్ పవార్ బీజేపీని విమర్శించడంపై సంజయ్ రౌత్ పైవిధంగా స్పందించారు.

# ప్రజల వద్దకు పాలన తీసుకు వచ్చిన నాయకుడు సీఎం చంద్రబాబు





- ఎంపీ కేశినేని శివనాథ్
- 41వ డివిజన్ లో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎంపీ కేశినేని శివనాథ్
- ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న ఎంపీ కేశినేని

**అంకుశం ప్రతినిధి విజయవాడ జనవరి 3:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజాదర్బార్ వేదికగా నిలుస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. .పశ్చిమ నియోజకవర్గం భవానీపురం 41వ డివిజన్ మస్జీద్ రోడ్ లో శనివారం ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్డీయే కూటమి నాయకులు, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ లో ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, జిల్లా ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి ఎంపీ కేశినేని శివనాథ్ అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్ దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజా దర్బార్ లో ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం ప్రజలు ఎక్కువగా అర్జీలు పెట్టుకున్నారు. అలాగే వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగులు పెన్షన్లు కోసం అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలో దగ్గర నుంచి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని ప్రజలకు మంచి చేసి ప్రభుత్వ ప్రతిష్ట పెంచాలని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిక్ , కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తికి చర్యలు







- : రాయలసీమ ప్రాజెక్టులన్నింటిపై చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుంది
- : హంద్రీ-నీవా కాలువ వెడల్పును 100 రోజుల్లో చేపట్టాం..
- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్
- : కూడేరు మండలం జయపురం గ్రామం వద్ద కంట్రోల్ రూమ్ నంబర్-2ను పరిశీలించిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..

**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 03 :-** అనంతపురం జిల్లాలోమెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తికి అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం కూడేరు మండలం జయపురం గ్రామం వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పేజ్-2లో భాగంగా రూపొందించిన మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కమ్యూనిటీ ఫ్ల కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, CLDI) పనులలో భాగంగా మధ్యలోనే ఆగిపోయిన కంట్రోల్ రూమ్ నంబర్-2ను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిశీంచారు.- ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 50 వేల ఎకరాలకు సంబంధించి మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును 2019లో చంద్రబాబు నాయుడు మంజూరు చేశారన్నారు. నాలుగు భాగాలుగా ఉన్న ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయని, కానీ, ఆ తర్వాత వచ్చిన జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిలిపివేసిందన్నారు. గత ఏడేళ్లలో ఈ ప్రాజెక్టులో ఒక్క మీటర్ పైప్‌లైన్ కూడా వేయలేకపోయారని, ఇ ప్రజలపై కక్ష గట్టినట్టుగా చేసిన పని అని మంత్రి విమర్శించారు. దాదాపు 80 వేల కిలోమీటర్ల పొడవు కలిగిన డ్రిప్ పైపులు, కంట్రోల్ సిస్టమ్స్, ప్రైమరీ అండ్ సెకండరీ ఫిల్టర్ లను, సంబంధించిన అన్ని పరికరాలను అన్నీ ఆ రోజే ప్రభుత్వం కొనేసిందని, ప్రస్తుతం ఆ మెటీరియల్ అంతా వృధా అయిపోతోందన్నారు. భూమిలో వేసిన పైపుల నాణ్యతను పరీక్షించడానికి జవహాజు (సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ) కి పంపామని, వారి నివేక ఆధారంగానే పనులు ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఆనాటి శాసనసభ్యుడు పదవి కోసం పాకులాడారే తప్ప, ఈ ప్రాజెక్టు గురించి కనీసం అడగలేదని విమర్శించారు. అసమర్థులకు ఓటు వేస్తే ప్రజల జీవితాలకే కాదు, భవిష్యత్ తరాలకు కూడా నష్టం జరుగుతుందన్నారు. హంద్రీ-నీవా కాలువ వెడల్పును 100 రోజుల్లో అభివృద్ధి చేశామని, గతంలో ఒక పంపుతో నడిచే వ్యవస్థను, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి హయాంలో స్ట్రక్చర్లు కట్టి 12 మోటార్లు నడిచే స్థాయికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. 1994లో తాను మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు సీఎం చంద్రబాబు గారు ఇజ్రాయిల్ పంపారని, అక్కడ డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను అధ్యయనం చేసి రాయలసీమలో ప్రవేశపెట్టాలని సిఫార్సు చేశామని గుర్తు చేసుకున్నారు. రాయలసీమ ప్రాజెక్టులన్నింటిపై చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుందని మంత్రి హామీ ఇచ్చారు. అంతకుముందు జల్లిపల్లి, కొర్రకోడు గ్రామాల్లో నాయకులు, ప్రజలు పెద్దఎత్తున మంత్రికి పూలమాలలు వేసి స్వాగతం పలికారు.లిఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ సీఈ నాగరాజ, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ మహబూబ్ భాష, ప్రాజెక్ట్ డిఈఈ వెంకటరమణ, ఏఈఈ నాగభూషణం, మధుకర్, నరేష్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్యామ్ రెడ్డి, అగ్రనమిస్ట రమణారెడ్డి, మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో కూటమి పాలన

## - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అంకుశం ప్రతినిధి విజయవాడ : జనవరి 3:** అణగారిన వర్గాల ఆశా జ్యోతి సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆమె ఆశయాల సాధనే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సావిత్రభాయి పూలే జయంతి సందర్భంగా విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి మంత్రి సవిత ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక విప్లవకారిణి అని కొనియాడారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన ధీశాలన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, స్త్రీ విద్య కోసం కృషి చేసిన మొట్టమొదటి మహిళా ఉద్యమకారిణి అని అన్నారు. తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం గొప్ప పోరాటం చేశారన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారని, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సావిత్రిభాయిపూలే ఆశయ సాధనే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో





హక్కు కృంచారన్నారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు మహిళలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. మహిళలకు ఉన్నత విద్యే లక్ష్యంగా మహిళా యూనివర్శిటీని నెలకొల్పారన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు మహిళలకు రాజకీయ, ఆర్థిక భరోసా కలిగించేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. విద్య, ఉద్యోగావకాశాల్లో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదేనన్నారు. స్థానిక సంస్థల్లోనూ 34 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. బాక విద్య కోసం తల్లికి వందనం పథకం అమలు చేసి, ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ ఈ పథకాన్ని వర్తింపజేశారన్నారు. మహిళల పేరున రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు అందజేశారన్నారు. ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్న లక్ష్యంతో ఎంఎస్ఎంఈ పార్కుల్లో స్త్రీలకు అవకాశమిస్తున్నారన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల ఆద్యుడు సీఎం చంద్రబాబు అని మంత్రి సవిత కొనియాడారు. బీసీ ఉద్యోగుల సంఘ క్యాలెండర్ ఆవిష్కరణఅంతకుముందు ఏపీ బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ క్యాలెండర్ ను మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, నందం అబద్ధయ్య, పేరేపి ఈశ్వర్, ఈశ్వరరావు, శ్రీధర్, వెంకటేశ్వరరాజు సహా పలువురు కార్పొరేషన్ల డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఏపీ బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రతినిధులు కె.శ్రీనివాసులు, ఎం.ప్రసాద్, చలం, వి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## వంద కోట్ల స్కామ్.. మమత ప్రభుత్వంపై బీజేపీ ఆరోపణ



పశ్చిమ బెంగాల్ లో అధికార టీఎంసీపై బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. మమతా బెనర్జీ ప్రభుత్వం రూ.100 కోట్ల స్కాంకు పాల్పడిందని ఆరోపించింది. పశ్చిమ బెంగాల్ లోని మాల్దా జిల్లాలో వరద బాధితులకు అందించాల్సిన సాయంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వం రూ.100 కోట్ల అవినీతికి పాల్పడినట్లు సోషల్ మీడియా వేదికగా బీజేపీ ఆరోపించింది. ఈ మేరకు ఎక్స్ లో స్కాంకు సంబంధించి పలు వివరాల్ని బీజేపీ వెల్లడించింది. కోల్ కతా హైకోర్టుకు కాగ్ సమర్పించిన 700 పేజీల నివేదిక ఆధారంగా బీజేపీ ఈ ఆరోపణలు చేసింది. వరద బాధితులు ఇబ్బందులు పడుతుంటే, అధికార పార్టీ నాయకులు వారికి అందించాల్సిన సాయాన్ని దోచుకున్నారని విమర్శించింది. బీజేపీ చెబుతున్న కాగ్ నివేదిక ప్రకారం.. 6,965 మంది బాధితులు అనేకసార్లు వరద సాయం పేరిట నగదు పొందారు. కొందరి బ్యాంకు అకౌంట్లలోకి రెండు నుంచి 42 సార్లు వరద సాయం డబ్బులు క్రెడిట్ అయ్యాయి. అసలు నష్టమే జరగని కొన్ని నిర్మాణాల మరమ్మతులకు రూ.7.5 కోట్లు చెల్లించారు. ప్రభుత్వ వేతనాలు పొందుతున్న వారికి కూడా సాయం అందింది. వరద సాయం కోసం దరఖాస్తే చేయని మరికొందరికి కూడా డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయి. టీఎంసీతో సంబంధం ఉన్న పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు దీని ద్వారా లబ్ధి పొందారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ అంశంపై విచారణ జరిగితే నిజాలు బయటకు వస్తాయనే ఉద్దేశంతో దీనికి సంబంధించి పత్రాలు మాయం చేస్తున్నారని బీజేపీ అంటోంది. మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని లూటీ చేస్తోందని బీజేపీ విమర్శించింది. టీఎంసీ దీనికి సమాధానం చెప్పాలని, ఈ ఏడాది మమతను బెంగాల్ ప్రజలు ఇంటికి పంపిస్తారని కూడా బీజేపీ విమర్శించింది.

## దేశాధ్యక్షుడు మదురో, ఆయన భార్య ఎక్కడున్నారో తెలియడంలేదు



వెనెజులాలో తీవ్ర ఉద్రిక్తత, అనిశ్చితి నెలకొన్నాయి. దేశంలోని పలు ప్రాంతాలపై అమెరికా సైన్యం శనివారం తెల్లవారుజామున దాడులు జరిపిన అనంతరం, అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్ ఆచూకీ తెలియడం లేదని ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ సంచలన ప్రకటన చేశారు. మదురో దంపతులు బతికే ఉన్నారో లేదో చెప్పాలని, వారిని తమకు చూపించాలని ఆమె అమెరికా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనెజులానా డి టెలివిజన్‌కు ఇచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్థానిక పత్రిక 'ఎల్ నేషనల్' వెల్లడించింది. దేశాన్ని రక్షించుకోవడానికి ప్రజలు, సైన్యం కలిసికట్టుగా ముందుకు రావాలని రోడ్రిగ్జ్ పిలుపునిచ్చారు. మరోవైపు, ఈ దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా బలగాలు విజయవంతంగా పట్టుకున్నాయని, వారిని దేశం నుంచి తరలించామని తెలిపారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. అమెరికా చట్ట అమలు సంస్థల సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించామని, మరిన్ని వివరాలను మార్-ఎ-లాగోలో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు జరిగే మీడియా సమావేశంలో వెల్లడిస్తానని చెప్పారు. శనివారం తెల్లవారుజామున వెనెజులా రాజధాని కారకాస్‌తో పాటు మిరాండా, అరాగ్వా, లా గైరా ప్రాంతాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. చినూక్ హెలికాప్టర్లు, ఇతర ప్రత్యేక దళాలతో అమెరికా సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఫాక్స్ న్యూస్ వర్గాలను ఉటంకిస్తూ 'ఎల్ నేషనల్' పేర్కొంది. అమెరికా సైన్యానికి చెందిన అత్యంత కీలకమైన 'డెల్టా ఫోర్స్' యూనిట్ ఈ దాడిలో పాల్గొని మదురోను బంధించినట్లు అమెరికన్ మీడియా కథనాలు ప్రసారం చేసింది. గత కొన్ని నెలలుగా వెనెజులా తీరంలో అమెరికా తన సైనిక కార్యకలాపాలను పెంచిందని, మదురో పదవి నుంచి తప్పుకోవాలని వైట్‌హౌస్ తీవ్రంగా ఒత్తిడి చేస్తోందని స్థానిక మీడియా గుర్తుచేసింది. ఈ సైనిక దాడికి ట్రంప్ కొద్ది రోజుల క్రితమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు కథనాలు వస్తున్నాయి.

## బీజేపీకి చెక్.. కాంగ్రెస్ పార్టీతో విజయ్ పొత్తు?



తమిళ స్టార్ హీరో విజయ్ స్థాపించిన టీవీకే (తమిళగ వెట్రి కళగం) పార్టీ ఈ ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయబోతుంది. ఈ నేపథ్యంలో టీవీకే ఒంటరిగా పోటీచేస్తుందా లేక మరో పార్టీతో పొత్తు పెట్టుకుంటుందా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం టీవీకే.. కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై టీవీకే జాతీయ ప్రతినిధి గెరాల్డ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీకే, కాంగ్రెస్ సహజ భాగస్వాములు అని చెప్పారు. రెండు పార్టీలు లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని, మత తత్వానికి వ్యతిరేకమని తెలిపారు. అందుకే రెండు పార్టీలు సహజ భాగస్వాములని, తమ అధినేత విజయ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి మిత్రులని కూడా గెరాల్డ్ అన్నారు. అయితే, రెండు పార్టీలు కలిసి పనిచేసే విషయంలో కొన్ని సమస్యలున్నాయని, ముఖ్యంగా తమిళనాడు కాంగ్రెస్ విభాగంతో ఉన్న సమస్యల్ని పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. "భవిష్యత్ లో టీవీకే, కాంగ్రెస్ కలిసి పనిచేయొచ్చు. అయితే, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై టీవీకేతో చర్చించేందుకు అడ్డు పడుతుండొచ్చు" అని గెరాల్డ్ అభిప్రాయపడ్డారు. కాగా, రెండు పార్టీల పొత్తు గురించి ఇటీవల ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన టీవీకే సమావేశానికి కొందరు కాంగ్రెస్ నేతలు కూడా హాజరవ్వడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చినట్లైంది. ఒకవేళ టీవీకే, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకు చీలకుండా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు టీవీకేతో పొత్తు కోసం తమిళనాడులోని ఏఐఏడీఎంకే పార్టీ కూడా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.